# ఆదిలాబాద్ వార్త

ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

గురువారం 13, జులై 2023 | 8 పేజీలు




## అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్

### చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్



2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ బాల్క సుమన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డుల వారిగా తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ గార్డెన్ నుండి గాంధారి వనం వరకు 22 కోట్లతో నూతనంగా నిర్మించనున్న నాలుగు లైన్ల ప్రధాన రహదారి సెంట్రల్ లైటింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యంతో

# మంచి భవిష్యత్తు

2 లో..

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

విద్యార్థులు(పిల్లలు) శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండటంతో మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో 9వ యోనెక్స్-సన్‌రైజ్ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అండర్-19 బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్-2023 పోటీలను రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ రెమా రాజేశ్వరకి, డిసిపి సుధార్ రామ్‌నాథ్ కేకన్, బ్యాడ్మింటన్ అసో సియేషన్ ప్రతి నిదు లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## రేవంత్‌పై నిరసనల..

# హోరు



వివరాలు 2 లో..

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

రైతులకు మద్దతుగా పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

- కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్మల్‌లో ధర్నా
- రైతులకు మద్దతుగా పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

వ్యవసాయానికి 3 గంటల కరెంటు సరిపోతుందని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిర్మల్ రైతులు భగ్గుమన్నారు. నిర్మల్ పట్టణంలోని కరెంటు కార్యాలయం ముందు రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. రైతులకు మద్దతుగా అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులతో కలిసి రహదారిపై బైఠాయించారకు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలిస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పొట్టకొట్టేందుకు చూస్తుందని మండిపడ్డారు. ఉచిత విద్యుత్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఆనాడు టిడిపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై బషీర్‌బాగ్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులపై చంద్రబాబు నాయుడు కాల్పులు జరిపి ముగ్గురిని పొట్టనబెట్టుకున్నాడని, ఇవాళ ఆయన శిష్యుడు రేవంత్‌రెడ్డి కూడా ఉచిత కరెంటు వద్దంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు సరిపడ అందని

# పాఠ్య నోట్ పుస్తకాలు

- ముమ్మరంగా కొనసాగుతున్న విద్యాబోధన
- నేటికి 76 శాతం పాఠ్య, 64.3 శాతం నోట్ పుస్తకాల పంపిణీ




వివరాలు 2 లో..

ఆదిలాబాద్, జూలై 11 ప్రభాతవార్త

పాఠశాలలు ప్రారంభం నాటికి పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులందరి చేతుల్లో పుస్తకాలు ఉంటాయని హామీ ఇచ్చింది. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయినా నేటికీ సరిపడా పాఠ్య పుస్తకాలు అందకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు తరగతులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరో వైపు పాఠ్య, నోట్ పుస్తకాలు లేక విద్యలో వెనుకబడి పోతున్నారు. ఈ నెలాఖరులో ఎఫ్ఎ-1 పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. విద్యాశాఖ జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం పరీక్షలు నిర్వహించేందుకు ప్రధానో పాధ్యా యులు, ఉపా ధ్యాయులు సిద్ధ మవు తున్నారు.

2 లో..

## ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాలలకు

# ఉపయోగం

వివరాలు 2 లో..



### -అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

బడికి దూరమైన బాలల సంక్షేమమం కోసం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా బాలలకు మంచి భవిష్యత్తు అందించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లోని గల సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.చిన్నయ్యతో కలిసి ఆపరేషన్ ముస్కాన్-9 కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

- రిటైర్డ్ ఐఏఎస్ శర్మన్ నాయక్
- ఇస్లాంపూర్ అడవి బిడ్డలకు అండగా ఉంటాను
- 100 మంది చిన్నారులకు చేయూత

# అడవి బిడ్డల జీవితాల్లో రంగులు నింపుతా

7లో...



కడెం, ప్రభాతవార్త :

అదో మారుమూల పల్లె, ఆ ఊరి ప్రజలు బయటి ప్రపంచాన్ని చూడాలంటే కోర్ ఏరియాలో దట్టమైన అడవిలో రాళ్లు, రప్పల మధ్య 7 కిలోమీటర్లు నడవాలి.

# విద్యార్థులకు సరిపడా అందని పాఠ్య, నోట్ పుస్తకాలు

**మొదటి పేజీ తరువాయి**

విద్యార్థులకు నోట్ పుస్తకాల అవసరం ఎంతగానో ఉంది. విద్యాశాఖ ప్రకటించిన క్యాలెండర్ ప్రకారం ఈ నెలాఖరులో ఎఫ్ఎ -1 పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి ఫెయిర్, ప్రాజెక్టు నోట్స్‌లు పూర్తిగావించాల్సి ఉంటుంది. ఉపాధ్యా యులు బోధించిన పాఠ్యాంశాలకు సంబంధించి ప్రశ్నలు, జవాబులు, ప్రాజెక్టు పని నోట్స్‌లో రాసి చూపిస్తేనే మార్కులు ఇస్తారు. ఫెయిర్, ప్రాజెక్టు పనికి 5 మార్కుల చొప్పున ఇవ్వనున్నారు. నోట్స్‌లు ఇవ్వకపోవడంతో బయట కొనుగోలు చేసుకోవాలంటే ధరలు పెరిగిన నేపథ్యంలో పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం నోట్ పుస్తకాలు అందజేస్తున్నందున బయట కొనుగోలు చేసుకుంటే ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని విద్యార్థులు అంటున్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు పూర్తి అయినందున అధికారులు స్పందించి వెంటనే పాఠ్య, నోట్ పుస్తకాలను పంపిణీ చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన పాఠ్య, నోట్ పుస్తకాలను వెంటనే ఎప్పటికప్పుడు ఆయా మండలాలకు చేరవేస్తున్నట్లు అధికారులు అంటున్నారు. ముద్రణలో జాప్యం జరుగు తుండటంతో విద్యార్థులు పుస్తకాల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మాత్రం ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నిరుత్సాహానికి గురి కావాల్సి పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి పనులు ముమ్మరంగా జరుగు తున్నాయి. విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలను ఒనగూరుస్తున్నారు. అదే విధంగా బడి బాట కూడా నిర్వహిస్తుండడంతో పాఠశాలల్లో విద్యార్థులు చేరుతున్నారు. ఈ ఏడాది బడిబాట ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని అధికారులు అంటున్నారు. బడి బాటే కాకుండా మన ఊరు - మన బడితో సౌకర్యాలు కలగడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో నేటికీ సరిపడా పాఠ్య, నోట్ పుస ్తకాలు అందకపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విద్యా సంవత ్సరం విద్యార్థులకు రాగి జావ కూడా అందిస్తున్నారు. వారంలో మూడు రోజులు రాగి జావను అందిస్తుండడంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వసు ్తన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ పాఠ్య, నోట్ పుస్తకాలు పూర్తి స్థాయిలో అందకపోవడంతో విద్యార్థులు నిరుత్సాహపడుతున్నారు. .

# విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యంతో మంచి భవిష్యత్తు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలను నిర్వహించేందుకు కృషి చేసిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యుల కృషి అభినందనీయమని తెలిపారు. ఈ మధ్య కాలంలో పిల్లలు కేవలం చదువులపై శ్రద్ధ వహిస్తున్నారని, పిల్లలకు శారీరక ధృఢత్వం మానసిక ఉల్లాసం అవసరమని, ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణతో పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంపొంది ఎదవచ్చని, వారి ఆరోగ్యాన్ని కానాడ వచ్చని తెలిపారు. అనంతరం కమీషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లతో పిల్లల జీవనశైలి మారిపోయిందని, కోవిడ్ కాలంలో నెలకొన్న పరిస్థితులతో పిల్లలు స్మార్ట్ ఫోన్లకు మరింత అలవాటు అయ్యారని ఈ పరిస్థితి మారుస్తూ పిల్లలను క్రీడల వైపు మొగ్గు చూపెలా ప్రోత్స హిం చాలని తెలిపారు. శరీరాన్ని ధృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంతో ఆలోచన బాపుంటుందని, ఆలోచన బాపుంటే భవిష్యత్తు మరింత బాపుంటుందని, శరీరాన్ని, మనస్సును సమర్థవంతంగా ఉంచడంతో మంచి సమాజ భివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుపతి రెడ్డి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధి గాజుల ముఖేష్ గౌడ్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ ముస్కాన్ ద్వారా బాలలకు మంచి భవిష్యత్తు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం ద్వారా బడికి దూరమైన పిల్లలు, బడి మానివేసిన పిల్లలు, బాల కార్మికులను గుర్తించి విద్యాశాఖ ద్వారా వారిని పాఠశాలల్లో చేర్పించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై దృష్టి సారించడం జరుగుతుందని, బాల కార్మికులను గుర్తించి విద్యాశాఖ ద్వారా సారించడం జరుగుతుందని, బాల కార్మికులను గుర్తించి పునరావాసం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం జూలై 1 నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 3 డివిజన్‌లో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులు కార్యక్రమాన్ని పక డ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు, ఆపరేషన్ ముస్కాన్ టీం సభ్యులకు కార్యక్రమ నిర్వహణపై సూచ నలు, సలహాలు చేశారు. అనం తరం కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు ఎల్.సుందర్, అనిల్ కుమార్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎన్. ఆనంద్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా షెడూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పి.రవీంద్ర రెడ్డి, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, డి.ఈ.ఎం.ఓ.బి వెంకటేశ్వర్, కార్మికశాఖ పోలీసు శాఖ అధికారులు, రెస్క్యూటీమ్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్‌పై నిరసనల హోరు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** ఉచిత విద్యుత్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఆనాడు టిడిపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై బషీర్‌బాగ్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులపై చంద్రబాబు నాయుడు కాల్పులు జరిపి ముగ్గురిని పొట్టనబెట్టుకున్నాడని, ఇవాళ ఆయన శిష్యుడు రేవంత్‌రెడ్డి కూడా ఉచిత కరెంటు వద్దంటు న్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి అన్నంపెట్టే అన్న దాతలు అంటే కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కండ్ల మంటేనని ధ్వజ మెత్తారు. మొన్న ధరణి వద్ద న్నారని, ఇప్పు డేమో ఉచిత కరెంటు వద్దని కాంగ్రెస్ రైతుల వ్య తిరేకపార్టీ అని నిరూ పించుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అవసరమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామ పొలిమేరల వరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రైతన్నలు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి, నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.





## క్రీడా పాఠశాలలో ప్రవేశాల
# కొరకు ఎంపిక పోటీలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హకాంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఎంపిక పోటీలకు జిల్లా క్రీడా, యువజన సేవల శాఖ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు ఈ నెల 12,13 తేదీలలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి ఎంపిక పోటీలను పూర్తి చేసి జిల్లా స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ప్రతి తరగతికి 20 మంది బాలురు, 20 మంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని, ఈ నెల 25న రాష్ట్రస్థాయిలో ఎంపిక పోటీలు ఉంటాయని తెలిపారు. బుధవారం నిర్వహించిన ఎంపిక పోటీలకు 90 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో
# పరిశీలించిన ప్రభుత్వ విప్

### చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ బాల్క సుమన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డుల వారిగా తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ గార్డెన్ నుండి గాంధారి వనం వరకు 22 కోట్లతో నూతనంగా నిర్మించనున్న నాలుగు లైన్ల ప్రధాన రహదారి సెంట్రల్ లైటింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం గాంధారి వనంలో సుమారు పది కోట్లతో ఏర్పాటు చేయనున్న శిల్పారామంకు సంబంధించి స్థల పరిశీలన చేశారు. తదనంతరం క్యాతనపల్లి ఆర్‌ఓబి నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన వచ్చేచ రెండు నెలల్లో ఫ్లైఓవర్ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. త్వరలోనే 16 కోట్లతో రామకృష్ణాపూర్ పట్టణంలో అంతర్గత రోడ్డు నిర్మిస్తామన్నారు. ఆసిఫాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీకి 25 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద నిర్మిస్తున్న పబ్లిక్ టాయిలెట్స్, అమరవాది క్వార్టర్స్, 7 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మున్సిపాలిటీలోని 2వ వార్డులో నిర్మిస్తున్న బృహత్ పట్టణ ప్రకృతి వనం పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీ లించడం జరిగింది. అన్ని పనులను త్వరిత గతిన పూర్తి చేయా లని సంబంధిత అధి కారులకు దిశా నిర్దేశం చేశారు.



# బీజేపీకి షాక్.. కమలం వీడి కారెక్కిన బీజేపీ నేత

### - గులాభీ గూటికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అప్పాల గణేష్, ఆయన అనుచరులు

### - కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ తిరిగి సొంతగూటికి చేరుకున్నాడు. బుధవారం దివ్యాగార్డెన్‌లో అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాభీ కండువాకప్పి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అప్పాల గణేష్, ఆయన అనుచరులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అంతకుముందు బైల్ బజార్ నుంచి దివ్యాగార్డెన్ వరకు అప్పాల గణేష్, ఆయన అనుచరులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారకు. అప్పాల గణేష్‌తో పాటు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కౌన్సిలర్లు కత్తి నరేంధర్, సైండ్ల శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు చందుపట్ల రవి, తోట నర్సయ్య, గోపు గోపి, నేల అరుణ్‌కుమార్, సాకీర్, అలీం, అప్పాల ప్రభాకర్



బీజేపీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు యువకులు కులసంఘాల నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో దేశంలో ప్రగతి పథంలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి అనూహ్య స్పందన లభిస్తుందని తెలిపారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వివిధ పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు కొత్తగా ఏర్పడ్డ నిర్మల్ జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతుందని, నిర్మల్ పట్టణం శరవేగంగా వృద్ధి చెందుతుందని వెల్లడించారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ అప్పాల గణేష్ లాంటి వారు సొంత పార్టీలోకి తిరిగి రావడంతో సంతోషంగా ఉందన్నారు. సమిష్టిగా పనిచేసి నిర్మల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎర్రవోతు రాజేంధర్, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మారుగొండ రాము, ఇతర బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ పేరును డిక్లేర్ చేయాలి

*కుభీర్, ప్రభాతవార్త :*



కుభీర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ పేరును వెంటనే డిక్లేర్ చేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కుభీర్‌లో బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. దళితుల అభివృద్ధికి కృషిచేస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం కుభీర్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఎస్సీ రిజర్వేషన్ ఉన్నప్పటికీ సంవత్సరం కావస్తున్న ఇప్పటి వరకు చైర్మెన్ పేరు డిక్లేర్ చేయలేదు. ఎస్సీ రిజర్వేషన్ కావడంతోనే నెలల తరబడి చైర్మెన్ పేరరు డిక్లేర్ చేయకుండా మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఇదేనా దళితులకు మీరిచ్చే గౌరవం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి స్పందించి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ పేరు డిక్లేర్ చేసి దళితులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి సింగారం లక్ష్మణ్, సతీష్, గోరేకర్, దిగంబర్ కస్తూరే, గౌతమ్ గోరేకర్, నారాయణ్, గంగాధర్, శేఖర్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

## ఒంటరి జీవితం భరించలేక ఉరివేసుకుని వృద్ధుడి మృతి

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కంకెట గ్రామానికి చెందిన సిరిగిర ఇస్తారి తండ్రి లస్మన్న అనే వృద్ధుడు గత 30 సంవత్సరాలుగా ఒంటరిగా ఉంటున్నాడు. అయితే వయసు పైబడడం, ఒంటరిగా ఉండడం వలన జీవితం మీద విరక్తిచెంది బుధవారం రోజు తన ఇంటి ముందర దూలానికఇ నైలాన్ తాడుతో ఉరివేసుకుని మృతిచెందాడు. ఇట్టి విషయమై తన కొడుకు అయిన సిరిగిర గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలియజేశారు.

## ముధోల్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ముధోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ ముధోల్ మండల శాఖ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం చేస్తున్న మంచిని ఒర్వలేకే ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారన్నారు. వెంటనే రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పి తన మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారకు. రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టులోకి వరద నీరు

*కడెం, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టులోకి వరదప్రవాహం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు, 7.603 టిఎంసిలు కాగా ప్రస్తుత నీటిమట్టం 680.825 అడుగులు 3.612 టిఎంసీలలో కొనసాగుతుంది. ఇన్‌ఫ్లోగా ప్రాజెక్టులోకి 1900 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ఇలాగే వర్షపాతం కొనసాగితే ఇన్‌ఫ్లో పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# నిర్మల్ వార్త

## పోయిన సెల్‌ఫోన్‌లు సీఈఐఆర్‌తో బాధితులకు అప్పగింత

### - జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*




ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, చోరీ బాధితులు తక్షణమే సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్ వెబ్‌సైట్‌లో(సిఈఐఆర్) వివరాలు నమోదు చేస్తే పోయిన సెల్‌ఫోన్ తిరిగి పొందే అవకాశం ఉందని నిర్మల్ జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమలో నూతనంగా వినియోగంలోకి వచ్చిన సీఈ ఐఆర్ వెబ్‌సైట్ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకున్న 22 సెల్‌పోన్లను వాటి యజమానులకు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న, దొంగలించబడిన, ప్రజలు అధైర్యపడకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఈఐఆర్ అప్లికేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ రవీంధర్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ అజయ్‌బాబు, ఐటికోర్ ఇంచార్జి రవికుమార్‌తో పాటు ఐటికోర్ విభాగం సిబ్బంది, సెల్‌ఫోన్‌ల యజమానులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్న రామారావు పాటిల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



ముధోల్ మండలంలోని కారేగాం గ్రామానికి చెందిన గడిచందోళ్ల విఠల్‌రావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వీరితో పాటు మాజీ మున్సిపల్ చైర్మెన్ గంగాధర్, మాజీ సర్పంచ్ హజార్ సాయన్న, వెంకట్‌రావు పటేల్, మోహన్‌రెడ్డి, మల్లయ్య, శ్రీకాంత్, లస్మారెడ్డి, నారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అడెల్లి పోచమ్మను దర్శించుకున్న హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగా పూర్ మం డలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ అడెల్లి మహాపోచమ్మ అమ్మవారిని బుధవారం రోజు హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి కుటుంబ సమేతంగా దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అడెల్లి పోచమ్మ ఆలయ కమిటి చైర్మెన్ ఐటి చందు శాలువతో సత్కరించారు. అనంతరం పూజారులు ఆశీర్వదించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడెల్లి గ్రామ సర్పంచ్ సుచరిత రాజేశ్వర్‌రావు, ఆలయ సిబ్బంది రమణరావు, బుచ్చన్న, సోని,పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సిఓఈలో ఉత్సాహంగా పఠనోత్సవం

**-అభినందించిన బెల్లంపల్లి ఎంఈఓ మహేశ్వర్ రెడ్డి**
**-బెల్లంపల్లి సిఓఈలో గ్రంథాలయ వారోత్సవాలు షురూ**
**-విద్యార్థులకు పుస్తక పఠనంపై ఆసక్తి కలిగిస్తున్న ఉపాధ్యాయులు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జూన్ 26 నుండి నిర్వహిస్తున్న పఠనోత్స వం బెల్లంపల్లి సివోఈ 9 సెంటర్ ఆఫన ఎక్స్ లెన్సీ లో వినూత్న రీతిలో నడపటం అభినంద నీయమని బెల్లంపల్లి ఎంఈఓ మహేశ్వరన రెడ్డి అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ లో పఠనోత్స వంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయ వారోత్స వాలను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎంఈవో మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకునే పాఠ్యాంశాలతో పాటు గ్రంథాలయాల్లో లభించే కథల పుస్తకాలు, దినపత్రికలు చదవడం, పజిల్స్ నింపడం ద్వారా సమా జంలో జరుగుతున్న అనేక అంశాల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. అదేవిధంగా ఆసక్తికరమైన కథల పుస్తకాలతో పాటు ఇతర విజ్ఞాన సంబంధం పుస్తకాలను అందించే గ్రంథాలయం ఉపయోగించుకోవడం ద్వారా పఠన నైపుణ్యం పెరుగుతుందన్నారు. బెల్లంపల్లి సిఓఈలో పఠనోత్స వాలు చాలా ఉన్నత ఆశయంతో జరగడం అభి నందనీ యమన్నారు. విద్యార్థులు చదవడం, రాయడం, సొంత మాటల్లో ప్రతి స్పందించడం వంటి అంశాల్లో ముందుడేలా వినూత్న రీతిలో విద్యార్థులను ప్రోత్స హించడం గొప్ప విష యమని అభినందించారు. పఠన సామాగ్రి అభివృద్ధి చేసుకొని విద్యార్థులతో వార్తా పత్రికల్లో పిల్లల పేజీల్లో ఉండే కథలు సేకరించి చదివించడం, పిజల్స్ పూరించడం వంటి అంశాలపై ప్రత్యేక కార్యచరణతో ముందుకు పోతున్న బెల్లంపల్లి సిఓఈ ఉపాధ్యాయులు ఇతరులకు ఆదర్శనీయంగా ఉన్నారన్నారు. పఠనోత్స వాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వ హించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రంథాలయ ఉద్య మాన్ని విస్తృత పరిచిన యసన. ఆర్. రంగనాధన్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జూలై 31 వరకు నిర్వహించే పఠనోత్స వ కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా ప్రిన్సి పల్ ఐనాల సైదులు వివరించారు. 10వ తేదీ నుండి 15 వరకు వారం రోజుల పాటు గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా విద్యార్థులకు కథల పుస్తకాలను విజ్ఞాన సంబంధ పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని ప్రిన్సి పల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పల్ కోట రాజకుమార్, జేవివి కొక్కుల రాజేశ్వర్, లైబ్రేరియన్ ఎండి కౌసర్, ఉపాధ్యయులు వరమని ప్రమోద్ కుమార్, షిండే దత్త ప్రసాద్, ప్రేమలత, శ్యామ్ సుందర్ రాజు, తాటిపాముల నరేష్, దాసం అజిత, దుర్గం రమాదేవి, స్రవంతి, అకెనేపల్లి రాజేష్, మిట్ట రమేష్, శాతరాజు తిరుపతి, సుంకరి అర్జున్, కోరళ్ల తేజస్వి, గోదారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ దిష్ట బొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

మందమర్రి, ప్రభాతవార్త



టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో మాట్లాడిన మాటలను కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని నిరసనగా మందమర్రి మండల కేంద్రంలోని అందుగులపేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర కేసిఆర్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ మెంబర్ నూకల రమేష్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గందె రాంచందర్‌లు మాట్లాడుతూ రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పుకునే కేసిఆర్ అతి పెద్ద విద్యుత్ స్కాం చేస్తుఆన్నరని అందులో భారీ ఎత్తున అవినీతి జరుగుతుందని రైతులకు ఎనిమిది గంటల వరకు విద్యుత్ సరిపోతుంది అని మిగిలిన విద్యుత్ అంతా దోపిడికి గురవుతుందనే చెప్పే ప్రయత్నం చేయడం జరిగింది. రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో జరిగే అవినీతి ఎక్కడ బట్టబయలు అవుతుందో అనే ఉద్దేశంతో కేటీఆర్ ఇతర నాయకులు రేవంత్ రెడ్డి మీద బురదజల్లే ప్రయత్నం చేస్తూ శునకానందం పొందున్నారు. ఉచిత విద్యుత్ పేరుతో ఇప్పటికి 60,000 వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని అన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన మొదటి ప్రభుత్వం కూడా కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయక రైతులకు ఎరువులు ఉచితంగా ఇస్తా అని మాయ మాటలు చెప్పి మోసం చేసిన నీచపు చరిత్ర కేసిఆర్ ప్రభుత్వానిది అని ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగింది. రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే ఇటువంటి దిక్కుమాలిన ఆరోపణలు చేసు _న్నారని ఈ సందర్భంగా వారు మండి పడ్డారు. గత సంవత్స రం వర్షా లకు పంటలకు దెబ్బతిన్నాయని చెన్నూర్ నియోజకవర్గ రైతులు మొర పెట్టుకుంటే చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ గుడ్డి గుర్రం పండ్లు తోముతున్నద అని అన్నారు. స్థానికంగా అందుబాటులో ఉండని బాల్క సుమన్‌ను ఈ సారి చెన్నూర్ నియోజకవర్గం నుండి సాగనపండానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్‌తోనే బడుగు బలహీనవర్గాలకు, రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, మండల కాంగ్రెస్ నాయకులు నీలయ్య, ఎస్ సెల్ మందమర్రి పట్టణ అధ్యక్షులు నేర్వెట్ల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గడ్డం రజిని నాయకులు ఎండి జమీల్, ఎండి షుకూర్, కొట్టూరి అషన్న, చేకుంట శంకర్ మైనార్టీ నాయకులు లాడెన్, యువజన నాయకులు అంజి, ఎండి నయీం, బండెల రంజిత్ సోషల్ మీఇయా పట్టణ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-డీవైసీఎంవో డాక్టర్ రమేష్ బాబు**
**-ఆర్కే-5 గని పై వైద్య శిబిరం**

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులు ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ



వహించాలని ఆర్కే-8 డిస్పెన్సరీ డీవైసీఎంవో డాక్టర్ రమేష్ బాబు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5 గని ఉద్యోగులకు ఆర్కే-8 డిస్పెన్సరీ డీవైసీఎంవో డాక్టర్ రమేష్ బాబు, హెల్త్ ఆఫీసర్ లోకనాథ్ రెడ్డి బృందం బుధవారం గని ఆవరణలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు గ్లూకోజ్ రాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష, బీపీ, షుగర్‌ల పట్ల అప్రమత్తం వహించాలని, ప్రతి మూడు చేయించుకొని ఏమైనా హెచ్చుతగ్గులు ఉంటే వైద్యుల సూచనల మేరకు క్రమం తప్ప కుండా మందులు వాడాలని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవితం కోసం ఆహార నియమాలు పాటిస్తూ, వ్యాయా మం చేయా లన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఉద్యోగుల ఆరోగ్యం పట్ల తీసు కుంటున్న చర్యలు, సింగరేణి సంస్థ కల్పిస్తున్న సౌకర్యాలను టిబిజికెఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి అభినందించారు. ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తే పనిలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధ్యం అవుతుందని గ్రూప్ ఏజెంట్ ఏవి రెడ్డి, గని మేనేజర్ అబ్దుల్ ఖదీర్‌లు అన్నారు. బదిలీపై ఎస్‌టిపిపికి వెళుతున్న ఇంజనీర్ సందీప్‌ను గని అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఇంజనీర్ వీరన్న, రక్షణ అధికారి శివయ్య, సంక్షేమ అధికారి రణదీప్, అసిస్టెంట్ మేనేజర్ రాందాస్, ఫిట్ ఇంజనీర్ రాధాకృష్ణ, అండర్ మేనేజర్‌లు రాజేషన, వినయ్ రెడ్డి, సూపర్ వైజర్‌లు, మైనింగ్ స్టాఫ్, ఫిట్ కార్య దర్శులు మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, యూనియన్‌ల ప్రతినిధులు ఆర్కే-8 డిస్పెన్సరీ వైద్య సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## అండర్ 14 క్రికెట్ ప్రీమియం టోర్నమెంట్‌లో బెల్లంపల్లి బ్లూ టీం విజయం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ఏఎంసి గ్రౌండ్ అండర్ 14 క్రికెట్ ప్రీమియం టోర్నమెంట్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించడం జరిగింది. టోర్నమెంట్ ఆర్గనైజేషన్‌క రెడ్డి శ్రీనివాస్, వేణు, రోహన్, శశి, ఎంఏ విజయ్, ఎన్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ లీగ్‌లో బెల్లంపల్లి, మంచిర్యాల, కాగజ్‌నగర్, బల్లార్షా జట్లు పాల్గొన్నాయి. మంగళవారం రోజున బెల్లంపల్లి, మంచిర్యాల్ జట్లు ఫైనల్ మ్యాచ్ ఆడగా బెల్లంపల్లి బ్లూ టీం ఇవిజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, బెల్లంపల్లి నియోజకవర్గ నాయకులు స్వామి పాల్గొనడం జరిగింది. బెల్లంపల్లి నియోజవకర్గం కాంగ్రెస్ నాయకులు స్వామి మాట్లాడుతూ గరు అకాడమీ పిల్లలకు స్పోర్ట్స్ నిర్వహించడంలో వారిలో ప్రతిభను చాటేలా బెల్లంపల్లిలో ఇది రెండవ సారి టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రతి కార్యక్రమానికి మీకు తోడుగా ఉంటామని తెలుపుతూ నతారి స్వామి గురు అకాడమీకి 5000 రూపాయలు అందించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిథుల చేత క్రీడాకారులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఏ ఈఅఫ్జల్, బండి లక్ష్మణ్, వెంకట్ యాదవ్, సిల్వర్ సత్యనారాయణ, మొండయ్య, సమ్మిరెడ్డి. సాయికిరణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాల అందజేత కార్యక్రమం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ డిపెండెంట్లు 15 మందికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ మందమర్రి ఏరిఆయలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1594 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం సెక్రెటరీ పైడిశ్వర్ టిబిజికెఎస్ వైస్‌ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్ ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డివైపిఎం సత్య బోస్, ఓఎస్ రాజలింగు, యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుని దిష్టి బొమ్మ దహనం

మేమనపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా.. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల కేంద్రంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. రైతుల అభివృద్ధి అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తుందంటూ రైతులకు ఉచిత విద్యుత్ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు.

# బీసిల రాజకీయ ప్లీనరీ గోడ పత్రికల విడుదల

**వాంకిడి ,ప్రభాతవార్త :**

బీసీలకు రాజకీయ అధికారమే లక్ష్యంగా ఈనెల 15న బీసిల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బుధవారం వాంకిడి మండలంలోని బీసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహుకుమార్ గోడ పత్రిక విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో కన్వెన్షన్ లో బీసిల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని అన్నారు. 10 వేల మంది ప్రతినిధులతో నిర్వహించే బీసిల రాజకీయ ప్లీనరీని తెలంగాణలో రాజకీయాలను సాధించబోతుందున్నారు. ఈ సమావేశంలో బీసిల రాజకీయ భవిష్యత్, దశ దిశను నిర్ణయిస్తామని స్పష్టం చేయడం జరిగింది. ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు దళితులని ముఖ్యమంత్రి చేస్తామని , బీసిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి 9 సంవత్సరాలు గడిచినా కూడా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ , కాంగ్రెస్ పార్టీ అగ్రకుల నాయకులకే పార్టీ పగ్గాలు అప్పజెప్పారని , దీన్ని బట్టి చూస్తే తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలకు బీసీల ఓట్లు అవసరం లేదోమో కేవలం పిడిగెడు శాతం ఉన్న అగ్రకులాలకే పెత్తనం ఇచ్చి



60 శాతం ఉన్న బీసీల ఓట్లను ఏ విధంగా అడుగతారని, ఏవిధంగా బీసిలు మీకు ఓట్లు వేయాలో చెప్పాలని, అందుకే ఓటు మనదే సీటు మనదే అనే నినాదంతో మేమెంతో మాకు అంత అనే నినాదానంతో అగ్రకుల ఆధిపత్యం పాలనకు చమరగీతం పాడేందుకు రాజ్యాధికారం వైపు బీసీలు అందరిని తీసుకెళ్లడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో లోబడే ధినేష్, వినేష్, సునిల్, సుభాస్, తదిరతులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**



వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ సంపూర్ణంగా జరిగింది. విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యాసంస్థ బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా కలెక్టరేట్ ఎదుట పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ రాజేశంకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. కేజిటు పీజి ఉచిత విద్యను గాలికి వదిలేసిందని, పిల్లలు తక్కువగా ఉన్నారన్న కారణాలతో ప్రభుత్వ పాఠశాలలను మూసేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడగా అనుమతులిస్తూ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించిన ప్రిన్సిపల్ , హెచ్ఎంలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సతీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బాబునాయక్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు చిరంజీవి, కార్తిక్, దినకర్, విలాస్, శ్యామ్‌రావు, హరిశ్చద్రప్రసాద్, అయ్యుబ్ ఖాన్, నితిన్, భీంరావు, రాజ్‌కుమార్, టీకానంద్, నితిన్ పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**కెరమెరి ,ప్రభాతవార్త :**



విద్యారంగ సమస్యల పరిష్కారం కసం మండల వ్యాప్తంగా బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు షేక్ జాఫర్ అన్నారు. ఈ సందర్బంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. కేజిటు పీజి ఉచిత విద్యను గాలికి వదిలేసిదని అన్నారు. పిల్లలు తక్కువగా ఉన్నారన్న నేపంతో వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం మానుకోవాలని అన్నారు. రాష్ట్రలో కార్పొరేట్, ప్రైవేట్ ఫీజులు దందా కొనసాగుతున్నప్పటికి ప్రభుత్వం వాటిని నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు ఉప సంఘం, తిరుపతిరావు కమిటి రిపోర్ట్ బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభ్యుం కార్పొరేట్ సంస్థలకు అనునకూలంగా వ్యవహిస్తున్నట్లు గాఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు, 2 జతల యునిఫామ్స్ అందించాలని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాటింగ్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని , తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలంఒ మండల నాయకులు జి. కిరన్, ఎం, రామచందర్, జి. నాందేవ్ పాల్గొన్నారు.

# రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ

**దహెగాం ,ప్రభాతవార్త :**

దహెగాం మండలంలోని గిరవెల్లి గ్రామ రైతు వేదికలో బుధవారం ఏఈఓ సుస్మిత రైతుల నుండి రైతు భీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్బంగా ఏఈఓ మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతు బీమా దరఖుస్త చేసుకోలేని రైతులు రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని , పట్టాదారు మరణిస్తే నామినికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి రావడం జరుగుతుందన్నారు. జూన్ 18 వరకు డిజిటల్‌సైన్ అయిన కొత్త రైతులు రైతు భీమా పథకానికి అర్హులని , ఆగస్టు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన రైతులు రైతు భీమా ఫారంతో పాటు పట్టా పాస్‌బుక్, పట్టాదారు ఆధార్‌కార్డు , నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులతో స్వయంగా పటద్దాదారు అయినటువంటిర ఐతులు తమని సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులు రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని

## ... ఏఈఓ సృజన

**కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :**

అర్హులైన రైతులు రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ సృజన అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని రేగులగూడ, కోసిని గ్రామాల్లో రైతుల నుండి రైతు భీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్బంగా ఏఈఓ మాట్లాడుతూ 18 నుండి 59 వయస్సు గల రైతులు భీమా పథకానికి అర్హులని, రైతు భీమా పథకానికి దరఖాస్తు చేసుకుని పట్టాదారు మరణిస్తే నామినికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందించడం జరుగుతుందని అన్నారు. జూన్ 18 నాటికి కొత్త పట్టాపాసుపుస్తకాలు పొందిన రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పాస్ పుస్తకం,నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో స్వయంగా పట్టాదారు తమను సంప్రదించి రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోసిని సర్పంచ్ నగునూరి శ్రీనివాస్‌గౌడ్, రేగులగూడ, కోసిని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని మరోసారి నిరూపితమైందని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను జిల్లాకేంద్రంలోని సబ్ జైలు ఎదుట బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడి స్థాయిలో ఉండి రైతులకు ఇచ్చే కరెంటు గురించి చులకనగా మాట్లాడడం దారుణం అన్నారు. తెలంగాణ రైతులు రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరించగా కాంగ్రెస్ రైతు వ్యతిరేకిగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్ బిన్ అబ్దుల్ల, సర్పంచ్‌లు బపురావు, దినకర్, లింగు, నాయకులు గోపాల్ నాయక్, తారీక్, శైలేందర్, జాలింషా, కార్తిక్, నిసార్, సలాం ఇజాక్, ఇమ్రాన్ బండి సాయి పాల్గొన్నారు.

# రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ

**పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :**



పెంచికల్‌పేట్ మండల కేంద్రంలోని చేడ్వాయి క్లస్టర్‌లో కొత్తగా పట్టా పాస్‌బుక్‌లు వచ్చిన రైతుల నుండి భీమా కోసం దరఖాస్తులు ఏఈఓ గౌషియా బేగం స్వీకరించడం జరిగింది. ఇప్పటి వరకు రైతు భీమా దరఖాస్తు చేసుకోని రైతులు రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. పట్టాదారు రైతు మరణిస్తే రైతు భీమా ద్వారా నామినికి రూ. 5 లక్షల రూపాయలు రావడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన రైతులు రైతు భీమా దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్, పట్టాదారు ఆధార్‌కార్డు నామిని ఆదార్‌కార్డు జిరాక్స్ కాపీలను తీసుకుని స్వయంగా పట్టాదారు రైతు వచ్చి దరఖాస్తు ఫారం ఇవ్వాలని అన్నారు.

# నేడు బిఆర్ఎస్ ధర్నా...

**వేములవాడ, ప్రభాతవార్త :** రైతులకు 24 గంటలు ఇచ్చే ఉచిత విద్యుత్‌పై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన విరుద్ధ ప్రకటనలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు వేములవాడ నియోజక వర్గస్థాయి ధర్నా కార్యక్రమాన్ని గురువారం నాడు నిర్వహించ నున్నారు. తిప్పాపూర్ బ్రిడ్జి వద్ద శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ మేరకు బుధవారం నియోజక వర్గస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు మాట్లాడుతూ నేటి ధర్నాలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీసీ, కౌన్సిలర్స్, సర్పంచులు, ఉపసర్పంచ్‌లు, ఎంఎ ి టిసిలు, ప్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సెస్ డైరెక్టర్లు, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు, మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునేది లేదు

**-బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ కార్యదర్శి సోయం రాందాస్**



**ఇంద్రవెల్లి,ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ కార్మికుల చేస్తున్న ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని బీఎస్పీ ఖానాపూర్ నియోజక వర్గ కార్యదర్శి సోయం రాందాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్మికులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెను స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సమ్మెను వీడీ కార్మికులు ఉద్యోగాల్లో చేరకపోతే ఉద్యోగాల నుంచి తీసేస్తామని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదన్నారు.అనంతరం మండల ఎంపీడీఓ, ఎస్పై, గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. కార్మికులు చేస్తున్న సమ్మెకు బీఎస్పీ పార్టీ సంపూర్ణ మద్దతుగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు పెందూర్ అంకుష్, ఖానాపూర్ నియోజక వర్గ ఉపాధ్యక్షుడు వావల్కర్ శివాజీ, ఆర్పీఐ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే, బాబాసాహెబ్, బీఎస్పీ మండల కన్వీనర్ సోన్ కాంబ్లే సునీల్, సీఐటీయూ మండల అధ్యక్షురాలు కత్తి మల్లమ్మ, సీనియర్ నాయకులు జొందలే విజయ్, మురారీ, దీపక్ పాల్గొన్నారు.

# రైతులకు 24గంటల కరెంట్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
రైతులకు ఉచితంగా 24గంటల కరెంట్ విషయంపై కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రస్తావించిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ మాట్లాడిన కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులకు నిరసనగా బుధవారం ఇంద్రవెల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కేసీఆర్ చిత్రపటాలను దహనం చేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం 24గంటలు కరెంట్ అందిస్తామని మాయ మాటలు చెప్పి 8గంటలకు మాత్రమే అందించి రైతులను మోసం చేసిందన్నారు. రైతులకు 24గంటలు కరెంట్ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఇంద్రవెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముకాడే ఉత్తమ్ అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జహీర్, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్రావు, సోంకంబ్లే, జితేందర్, ఆత్రం



కళ్యాణ్, చాకటి మానిక్‌రావు, కొడప హచ్చపత్‌రావ్, తొడసం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కూర అంగన్‌వాడీ సెంటర్‌లో అన్నప్రాసన



**జైనథ్,ప్రభాతవార్త:**
మండలంలో కూర అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం ఆరు నెలలు నిండిన తర్వాత ఏడవ నెల పడగానే అన్నప్రాసన చేశారు. అన్నప్రాసన అనగా మొదటిసారి బాబుగానీ, పాప గాని అన్నం మెతుకులు పెట్టడం అని అర్థం. ఆరు నెలల వరకు పిల్లలు కేవలం తల్లిపాలు మాత్రమే తాగాలి ఆరు నెలల నుంచి తర్వాత అన్నం మొదలు పెట్టాలన్నారు. ఈకార్య క్రమంలో తల్లులు, పిల్లలు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో శకుంతల, లక్ష్మి, రేణుకబాయి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు బి.నర్సమ్మ, ఆయమ్మ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
మండలంలోని లింగోజి తండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. 50ఏండ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిది ఏండ్లలో కళ్లకు కట్టినట్టు అభివృద్ధిని చేసి చూపించిన తెలంగాణ దర్శకుడు కేసీఆర్‌కి మాత్రమే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హరినాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, వినోద్, సంజీవ్, గూడ సర్పంచ్ ఆడా జగన్ పాల్గొన్నారు.

## మీకోసం గూడు కట్టేవారికి న్యాయం చేయండి

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**




**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 9 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం చేసింది ఏమిలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న తన కోసం పెద్ద బంగాళాలు కట్టుకున్నాడు కానీ ఆ బంగాళాలు కట్టిన కార్మికులకు జానెడు ప్రభుత్వ భూమి ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నాయకులు కబ్జాలు చేశారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు కాలనీ కోసం స్థలాన్ని కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, ఇండ్ల స్థలాలు ఉన్న వారికి ఐదు లక్షల ఆర్థిక సాయం అందించాలని పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ అందజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు ఆకుల ప్రవీణ్, చిల్కూరి జ్యోతిరెడ్డి, ముకుంద్, శివా, గోపి, పెంటాజీ, రాజు, నారాయణ పాల్గొన్నారు.

## నేరడిగొండలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**నేరడిగొండ, ప్రభాతవార్త:**
తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ సరఫరాపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల మండిపడుతూ ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల బీఆర్ఎస్ నాయకులు జడ్పీటీసీ అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ అనిల్ జాదవ్ మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 8గంటలు మాత్రమే కరెంట్ ఇస్తామని రేవంత్ రెడ్డి మాట్లాడడం తెలంగాణ రైతాంగాన్ని అవమానపరిచినట్లే అన్నారు. రేవంత్ మాటలపై తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలన్నారు. ఈకార్య క్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కన్వీనర్ శివారెడ్డి, డాక్టర్ జాహిర్, ప్రతాప్‌సింగ్, నల్ల ఆడేల్లు, ఇందల్, ఎంపీటీసీ పండరి, శంకర్, రాములు, తిరుపతి, శేఖర్, స్థానిక సరర్పంచ్ పీవీ రమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, సర్పంచులు విశాల్, రవి, కిషన్, సోలాంకి కిరణ్ సింగ్, మదన్ సోలాంకి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. తలమడుగు మండల కేంద్రంలోని బుధవారం తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కార్మికుల సమ్మెకు బొజ్జ ఆశన్న మద్దతు తెలిపారు. కార్మికుల డిమాండ్లను నెరవేర్చని యేడల రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతారన్నారు. అదేవిధంగా ఇందిరా పార్కులో ధర్నా చేపడతారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల నాయకులు దశరథ్, కిరణ్, అనిల్, మోహన్, లస్మన్న, శంకర్, గణేష్, చిన్న గంగన్న, ఆర్. గంగన్న పాల్గొన్నారు.

## మార్కండేయ మందిరం నిర్మాణానికి రూ.11వేలు అందజేత



**బేల, ప్రభాతవార్త:**
మండలంలోని సిర్సన్న గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ ఆలయానికి ఆడానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్- జడ్పీటీసీ బేల తవవంతు సహాయంగా బుధవారం రూ.11వేలు గ్రామస్తు లకు అందజేశారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చు కోవాల న్నారు.ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేసిన సతీష్‌పవార్‌కు మార్కండేయ ఆశీస్సుల ఎల్లవేళలా ఉంటాయని గ్రామ స్తులు ఆశీర్వ దించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆత్మయ కలయిక

**జడ్పీ చైర్మన్ తేనీటి విందుకు హాజరైన భూక్యా జాన్సన్ నాయక్**



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ ఆహ్వానం మేరకు ఇంద్రవెల్లి పర్యటనకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు భూక్యా జాన్సన్ నాయక్ మార్గమధ్యలో ఉట్నూర్‌లోని రాథోడ్ జనార్ధన్ ఇంటికి వశ్రీళ్లి తేనీటి విందులో పాల్గొన్నారు. వారితో పాటు నియోజక వర్గ నాయకులు మర్సుకోల తిరుపతి, నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన



**జైనథ్, ప్రభాతవార్త:**
రైతులకు 24గంటల ఉచిత కరెంట్ విషయమై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసి వ్యాఖ్యలపై జిల్లాలో అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలు మండిపడుతున్నారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న సూచన మేరకు జైనథ్ మండలం భోరజ్ వద్ద జాతీయ రహదారిపై రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేసి నినాదాలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జైనథ్ మండల ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, నాయకులు చంద్రయ్య, డీసీసీబీ డైరెక్టర్ పురుషోత్తం యాదవ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఊశన్న, మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు రోకండ్ల రమేశ్, వేణుయాదవ్ పాల్గొన్నారు.

# అడవి బిడ్డల జీవితాల్లో రంగులు నింపుతా



## మొదటి పేజీ తరువాయి

**కడెం, ప్రభాతవార్త :**

అదో మారుమూల పల్లె, ఆ ఊరి ప్రజలు బయటి ప్రపంచాన్ని చూడాలంటే కోర్ ఏరియాలో దట్టమైన అడవిలో రాళ్లు, రప్పల మధ్య 7 కిలోమీటర్లు నడవాలి. అందునా నాలుగు వాగులు దాటాలి. అసలే వర్షాకాలం, అడుగు తీసి అడుగు వేసే పరిస్థితి లేదు. పైగా వాగుల్లోకి భారీగా వరదనీరు వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో పెద్ద సాహసమే చేశారు. శర్మన్ నాయక్. ఊరికి ఇచ్చిన మాట ప్రకారం అన్నమాట నిలుపుకొని ఆదర్శంగా నిలిచారు. బుధవారం తెల్లవారుజామునే బయలుదేరి కడెం మండలం ఇస్లాంపూర్ చేరుకున్న శర్మన్, అక్కడి పిల్లలకు చదువు విలువ చాటిచెబుతూ విద్య వల్ల వచ్చే జ్ఞానం ఎంతటిదో వివరించి చెప్పారు. అనంతరం విద్యార్థులకు బూట్లు అందజేశారు. 100 మంది పిల్లలకడ షూస్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రతీ ఒక్కరితో ప్రత్యేకంగా ముచ్చటించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పిల్లల్ని చదివించేందుకు తల్లితండ్రులు పడుతున్న బాదల్ని స్వయంగా విన్నారు. ఇకనుంచి తాను అండగా ఉంటానని, ఎవరికి ఏ ఆపద ఉన్నా ఆదుకుంటామని భరోసా నిచ్చారు. చదువు విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడవద్దని తల్లితండ్రులకు చెప్పారు.

### ఇచ్చినమాట నిలబెట్టుకుంటూ..

మొన్న జూన్ 20న బర్త్‌డే నాడు ఇస్లాంపూర్ ప్రజలతో గడిపిన శర్మన్ పిల్లలకు చెప్పులు కూడా లేకపోవడం గమనించారు. ఎందుకిలా అని అడిగితే అవి కొనొక్కునే స్థోమత లేదని చెప్పడంతో శర్మన్ చలించిపోయారు. తన చిన్నానటి రోజులే ఆయనకు గుర్తుకొచ్చాయి. చెప్పులు లేకఉండా కిలోమీటర్లు నడిచి చదువుకోవడం పడిన ఇబ్బందులు ఒక్కసారిగా కళ్లకు కదిలాయి. దశాబ్ధాల క్రితమే నాకీపరిస్థితి ఉంటే. ఇప్పటికి ఇదే దయనీయమా అని ఒక్కసారిగా ఆవేదనకు లోనయ్యారు. నేను మీకు అండగా ఉంటానంటూ బర్త్‌డే నాడు భరోసానిచ్చారు. ఆ రోజు ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం రోజున ఉదయం ఇస్లాంపూర్ చేరుకుని కొద్దిసేపు బైక్‌పై, మరికొద్దిసేపు నడుచుకుంటూ ఇలా 7 కిలోమీటర్లు ప్రయాణించి అక్కడకు చేరుకున్నారు. ట్రాక్టర్‌లో బూట్లను తరలించి వాటిని 100 మంది పిల్లలకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని పిల్లలను దీవించారు. తాను పడిన కష్టాలు మరొకరికి రాకూడదంటూ ఉడతా సాయంగా బూట్లను అందిస్తున్నామని చెప్పడంతో గ్రామస్థులు ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. మేమంతా మీకు అండగా ఉంటామని గ్రామస్థులంతా శర్మన్‌కు మాట ఇచ్చారని వారు అన్నారు.

# విద్యాసంస్థలు బంద్ విజయవంతం




**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యల పరిష్కారకై జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐవైఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. ఈసందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్రం నగేష్, జిల్లా నాయకుడు గెడం కేశవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మడావి గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఆజ్మీరా వినోద్‌కుమార్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నవీన్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ల మొదటి చెకింగ్ పూర్తి



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాములో ఎఫ్ఎల్‌సీ మొదటి విడత ఈవీఎం, వీవీప్యాట్ల చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాబోయే సాధారణ ఎన్నికల సంధర్భంగా ఈ చెకింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. బుధవారం రోజు సమీకృత కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ల రిజక్ట్ అయిన బియులు 51, క్యూలు 28, వివి ప్యాట్స్ 28, మొత్తం 107 ఉన్నాయని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. ఇందులో ఆర్డీవో స్రవంతి, తహసిల్దార్ అనిరుద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ప్రసిడెంట్ టిడిపి శ్రీకొండ రమేష్, బీఆర్ఎస్ జిల్లా సెక్రటరీ గంద్రత్ రమేష్, ఎంఐఎం సయ్యద్ మజర్, ఎంఐఎం జనరల్ సెక్రటరీ, బీజేపీ జిల్లా సెక్రటరీ కె.శ్రావణ్‌రెడ్డి, రెవెన్యూ, పోలీసు సిబ్బంది సమోంలో ఈసీఐఎల్ హైదరాబాద్‌కు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల కలెక్టరేట్ ధర్నా



**ప్రభాతవార్త- హన్మకొండ:**

మద్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటిం చిన రెండు వేల రూపాయల వేతనాన్ని ఏరియర్స్‌తో సహా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జులై 10, 11, 12తేదిలలో టోకెన్ సమ్మె హనుమకొండ జిల్లాలో జయప్రదంగా ముసిగిందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట బుదవారం మధ్యాహ్న భోజన కార్మికులు రెండు గంటల పాటు ధర్నా చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలి సిఐటియు జిందాబాద్ పెండింగ్ బకాయిల్సి వెంటనే ఇవ్వాలి గుర్తింపు కార్డులు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, మద్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిడికొండ రజిత, సక్కుబాయి, కవిత, శాంత, సమ్మక్క, స్వప్న, రాథమ్మ, కలమ్మ, రజిత, రాజమ్మ, కరుణ, రమాదేవి, నిర్మల, ప్రేమలత, పద్మ, లక్ష్మి, వసుంధలతో పాటు 14 మండలాల పాల్గొన్నారు.

# 60 ఏండ్లు నిద్రపోయిన కాంగ్రెస్

## -బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు శివకుమార్




**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ హెచ్చరించారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈకార్యక్రమంలో నాయకులు మోసిన్, ప్రశాంత్, సాయి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కడెం, ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సురేష్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాధా కోరారు. మంగళవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న బోజన కార్మికులు కనీస వేతనాలను పొందకుండా సామాజిక బాధ్యతతో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లల కొరకు నిరంతరం ఎంతో ఒర్పుతో తక్కువ పారితోషకంతఓ పనిచేస్తున్న మహిళ ఏజెన్సీల పట్ల తెలంగాణ ప్రభుత్వం అంటి ముట్టన్నట్లుగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. సీఎం కేసీఆర్ స్వయంగా ప్రకటించిన 3 వేల రూపాయలు కూడా అందని పరిస్థితి ఉందన్నారు. నెలనెలా బిల్లులు రాక అప్పులుచేసి పాఠశాలలో పిల్లలకు భోజనాలు పెడుతున్నామన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మధ్యాహ్న భోజన కార్మిక సంఘం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి



**పరకాల జులై 12, ప్రభాతవార్త**

రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమికొట్టాలని పరకాల బిఆర్ఎస్ నేతలు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు డా.మడికొండ శ్రీను, చింతిరెడ్డి మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్‌స్టేషన్ చౌరస్తాలో రాస్తారోకో చేసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు రద్దు చేస్తామన్న రేవంత్‌రెడ్డి ముమ్మాటికి రైతుల ద్రోహి అన్నారు. తెలంగాణ రైతాంగానికి ఉచిత కరెంటు రైతుబంధు రైతుబీమా వంటి పథకాలను అమలు పరుస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుంటే 24 గంటల ఉచిత కరెంటును రద్దు చేస్తాం అనడంలో కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో తెల్లమ్మయిందన్నారు. సీఎం కేసిఆర్ 24 గంటల ఉచిత కరెంటు ఇస్తుంటే కాంగ్రెసోళ్లు ఓర్వట్లేదని అన్నారు. వారి ప్రభుత్వం వస్తే ఉచిత కరెంటును రద్దు చేసి కేవలం మూడు గంటల కరెంటు మాత్రమే ఇవ్వాలని రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడం హాస్యాస్పదం అన్నారు. రేవంత్ కక్షపూరిత మాటలు బట్టి ఆయనకు రైతులపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, దళితబందు కోఆర్డినేటర్ సోదా రామకృష్ణ, సీనియర్ నాయకులు చందుపట్ల రమణారెడ్డి, దగ్గు విజేందర్‌రావు, పావుశెట్టి వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్‌లు గుండెబోయిన నాగయ్యయాదవ్, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్ నాయకులు



**కడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరాపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల మండిపడుతూ నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కడెం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 8 గంటలు మాత్రమే కరెంటు ఇస్తామని రేవంత్‌రెడ్డి మాట్లాడడం తెలంగాణ రైతాంగాన్ని అవమానపరిచినట్లే అన్నారు. కనీసం ఒక ఎకరానికి నీళ్లు పెట్టాలంటే దాదాపు 3 గంటలు పడుతుందన్నారు. అలాంటప్పుడు తెలంగాణలో రైతులకు నిరంతరాయంగా విద్యుత్ ఎందుకని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రేవంత్ మాటాలపై తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కడెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సహకార సంఘాలను బలోపేతానికి ప్రభుత్వ కృషి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

ఒక్కరి కోసం అందరం అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా అనేక రంగాల వారు సహకార సంఘాలుగా ఏర్పడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఒకరికి ఒకరు అండగా నిలబడుతూ సహకార సంఘాలని బలోపేతం చేశారని తెలిపారు. అదేవిధంగా సహకార సంఘాల విజ్ఞప్తి మేరకు సహకార కళాశాల ఏర్పాటు కొరకు మంత్రి వర్యులు నిరంజన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌రి కోరిన వెంటనే హన్మకొండ అంబేద్కర్ భవన్ పక్కన స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. కావున కళాశాల ఏర్పాటు కొరకు ఈ నెల 15వ తేదిన భూమిపూజ కార్యక్రమం తెలిపారు. కావున సభ్యులు అందరు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించాలి

## పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలి

## జిల్లా కలెక్టరేట్ ముదు ధర్నా, అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

## దుంపల రంజితన కుమార్ సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి

మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్(సిఐటియూ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం కార్యాలయ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి చెపుతున్న



ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించలేదు. కావున జూలై 10,11 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం బంద్ చేపట్టి సమ్మె చేశారన్నారు. జూలై 13 వరకు ప్రభుత్వం స్పందిచకపోతే జూలై 14 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దాసరి రాజేశ్వరి, దాగం రాజారాం మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్య దర్శులు మాట్లాడుతూ విద్యా ర్థులకు అందించే భోజనాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడాన్ని మేము వ్యతిరే కిస్తున్నాం, మాకు పెంచిన గౌరవ వేతనాన్ని నెలలు వేతనాలను ఏరియార్స్‌తో సహా వెంటనే చెల్లించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వెంటనే మెనూ చార్జిలు వెంటనే పెంచాలని ప్రతి కార్మికురాలికి ఐడి కార్డు, యూనిఫాంలు ఇవ్వాలి, వంట సామాగ్రి ఇవ్వాలి, కోడిగుడ్లు ఉచితంగా, గ్యాస్‌ను సబ్సిడి ద్వారా అందించాలి, పై సమస్యలు ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన పోరాటాలకు సిద్దమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో దూలం శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి, బుచ్చన్న సీఐటీయూ జిల్లా నాయకులు, కాంతమ్మ, పద్మ, అంజలి, అరుణ, లక్ష్మి, గట్టమ్మ, పోసక్క, భాగ్య, రఫీయా, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

### -ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రైతులకు అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రైతులను ఆదుకుంటుంది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేక వ్యాఖ్యలపై దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈకార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరై మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ చంటి, బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల కన్వీనర్ తోట వెంకటేష్, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సునీతారెడ్డి, జీవన్‌రెడ్డి, ప్రకాష్ గంగాధర్, పొచ్చన్న, గజానంద్, మహేష్, ప్రేమేందర్, వెంకన్న, రాజేశ్వర్, రామకృష్ణ, సత్యనారాయణ, లక్ష్మణ్, రమేశ్, రాజశేఖర్, స్వామిరెడ్డి, వాసిం, నారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

# విద్యాసంస్థలు బంద్ విజయవంతం

### -వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




విద్యారంగ సమస్యల పరిష్కారానికై జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎస్‌బీ, ఏఐవైఎఫ్, వామపక్ష విద్యార్థి సంఘాలు అన్నారు. బుధవారం సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. కేజీ టూ పీజీ విద్యను గాలికి వదిలేసిందన్నారు. పిల్లలు తక్కువ ఉన్నారన్న నెపంతో కొన్ని వేల ప్రభుత్వ పాఠశాలలను మూసేసి ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులిస్తూ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్రం నగేష్, జిల్లా నాయకుడు కేశవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మడావి గణేష్, జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వినోద్‌కుమార్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి నవీన్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :

పెంచికల్‌పేట్ మంలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన ఉష్ణబోయిన వెంకన్న విద్యుత్‌షాక్‌తో మృతి చెందగాబాధిత



కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దహన సంస్కారంల కోంస రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట చింతలమానేపల్లి ఎంపీపీ డుబ్బుల నానయ్య, సర్పంచ్‌లు ఉపాసి సంజీవ్,సుధాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి, డుబ్బుల వెంకన్న, ఉన్నారు.

# బిసి రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలి

### -బిసి ముఖ్యమంత్రితో పాటు 60 మంది బిసిలకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి

మంచిర్యాల, ప్రభాతవార్త

బీసీల డిమాండ్‌తో జూలై 15 శనివారం రోజున ఎల్బీనగర్‌లోని కేబిఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించ తలపెట్టిన బీసీ రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర రావు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి వాల్



పోస్టర్లను చార్వక హాల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలకంఠేశ్వర రావు గౌడ్ మాట్లాడుతూ బీసీల రాజకీయ ప్లీనరీ తెలంగాణ రాజకీయాలను దాశించబోతుందన్నారు. ఈ సమావేశంలో బీసీల రాజకీయ భవిష్యత్తు దశ దిశను నిర్ణయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర యువజన కార్యదర్శి చంద్ర మోహన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు, సగర్ యాదవ్, పట్టణ కన్వీనర్ గుండోజు రమేష్ బాబు, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు రాయ బారపు కిరణ్, చెన్నూర్ టౌన్ యువజన అధ్యక్షుడు అంగల సతీష్ గౌడ్, చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జి బత్తుల సతీష్ బాబు, మండల ఇంచార్జి జమాల్, వేముల శ్రీనివాస్, తౌసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం సింగరేణి మెడికల్ కాలేజీలో

# సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

మందమర్రి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు రామగుండంలో ఏర్పాటు చేసిన కొత్త మెడికల్ కాలేజ్ (సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్)లో సింగరేణికి ప్రత్యేకించిన 5శాతం రిజర్వేషన్ కోట కింద 7 సీట్లు పొందడం కోసం సింగరేణి ఉద్యోగులు, అధికారుల పిల్లలు ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని డైరెక్టర్ ఫైనాన్స్, పర్సనల్ ఎన్.బలరామ్ సోమవారం ఒకన ప్రకటనలో తెలియజేశారు. రామగుండంలో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీకి సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనెన్స్ అని పేరు పెట్టడంతో పాటు ఆ కళాశాలలో 5 శాతం సీట్లను సింగరేణి పిల్లలకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 75ను ఈ నెల 4వ తేదీన విడుదల చేసిందని, ఈ సదవకాశాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే పొందవచ్చని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి ప్రకటించినట్లు తెలియజేశారు. ఐదు శాతం రిజ్వేషన్ కింద సింగరేణి కార్మికుల పిల్లలకు ఏడు సీట్లు లభిస్తాయని, ఈ సీట్లను జాతీయ స్థాయి నీట్(నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఎంపిక చేస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన వారిలో అత్యుత్తమ ర్యాంకుతో పాటు ఎస్.సి., ఎస్.టి., బి.సి., రిజర్వేషన్ వర్తింపజేస్తూ కాళోజీ నారాయణ రావు యూనివర్సిటి ఆఫ్ మెడికల్ సైనెన్స్ వారు సీట్లు కేటాయిస్తారని తెలిపారు. ఈ సీట్ల కోసం దరఖాస్తు చేయదలచుకున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు వారి తల్లి లేదా తండ్రి పని చేస్తున్న గని లేదా విభాగం అధిపతుల నుంచి నిర్దేశిత నమూనాలో ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని సమర్పించాలన్నారు. సోమవారం దీనిపై సింగరేణి హెచ్ఆర్డీ శాఖ వారు ఒక సర్క్యులర్ విడుదల చేశారని తెలిపారు. వైద్య విద్య చేపట్టాలనుకునే సింగరేణి పిల్లలకు ఇది గొప్ప అవకాశం అని ఆయన పేర్కొన్నారు.

# రైతు శిక్షణ కేంద్రాలుగా ఉద్యాన నర్సరీలు

### -ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలో ఉన్న నాలుగు ఉద్యాన నర్సరీలను ఉట్నూర్,జంబుగా, భీమారం, బెల్లంపల్లి రైతు శిక్షణ కేంద్రాలుగా తీర్చిదిద్దనున్నామని ఐటీడీఏ ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. ఈమేరకు బుధవారం ఉట్నూర్‌లోని హెచ్ఎన్‌టీసీ ఉద్యాన నర్సరీని ఆమె సందర్శించారు. నర్సరీలో ఈసంవత్సరం పెంచుతున్న మొక్కల గురించి ప్రాజెక్టు హార్టికల్చర్ అధికారి (పీహెచ్ఓ) గుడిమల్ల సందీప్‌కుమార్ వివరించారు. రైతులకు నాణ్యమైన మొక్కలు అందజేయడానికి కృషి చేయాలని, అన్ని రకాల పండ్ల మొక్కలను తయారు చేయాలని, దానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నర్సరీలో మొక్కలను పరిశీలించారు. పసుపు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలను ప్రయోగాత్మకంగా చేపట్టాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో సందీప్‌కుమార్, హెచ్ఓ పి సుధీర్‌కుమార్ పాల్గొన్నారు.

# పండ్ల తోటల సాగుపై దృష్టి పెట్టాలి

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ భాజ్ పాయ్

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన రైతులు పండ్ల తోటలు సాగుచేసి, ఆర్థికంగా లబ్ధి పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ భాజ్ పాయ్ తెలిపారు. బుధవారం ఉట్నూర్ మండలంలోని జీఆర్‌నగర్, కొత్తగూడ గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న మామిడి తోటలను ఐటీడీఏ ప్రాజెక్టు హార్టికల్చర్ అధికారి గుడిమల్ల సందీప్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. పంట సాగు వివరాలను ఆదాయ వ్యాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు ఉత్పత్తి సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న వానపాముల ఎరువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీహెచ్ఓ సందీప్‌కుమార్, హెచ్ఓ శ్రీధర్‌కుమార్, సీపీఎఫ్ సంస్థ ప్రతినిధులు సత్య, రవి, మంగ రైతులు పాల్గొన్నారు.